## క్లుప్తంగా

### రాముకు డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్ అందుకుంటున్న రాము

సరుబుజ్జిలి: జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ తోట రాము డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారిచే విశాఖపట్నంలో శుక్రవారం గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు ఇల్లాకుల సూర్యప్రకాషరావు, యడ్ల ఈశ్వరరావు, అదపాక గౌరినాయుడు, గుర్రాల చిన్నబాబు, రాజారావు, ఉమామహేశ్వరరావు, కీర్తి జగన్నాథం, అప్పలసూరి తదితరులు పాల్గొని అభినందించారు.

### ఘనంగా మిలాద్ ఉన్ నబీ



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

ఆమదాలవలస: పట్టణంలోని న్యూరాణి మసీద్ ఆవరణలో శుక్రవారం ఘనంగా మిలాద్ ఉన్ నబీ పండగ నిర్వహించారు. దీనిలో భాగంగా ముస్లింలు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం మసీద్ వద్ద ప్రత్యేక నమాజ్‌లు చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

### నోట్‌బుక్స్ పంపిణీ



చిన్నారులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న దృశ్యం

హిరమండలం: మేజర్ పంచాయతీ హిరమండలం బ్యారేజీ సెంటర్‌లో ఉన్న గ్రేస్ అనాథ బాలల వసతి గృహంలోని 25 మంది విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీటీసీ సభ్యుడు పాగిరి బుచ్చిబాబు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయ వృత్తి మీద ఉన్న అపారమైన గౌరవంతో శుక్రవారం తన కుమారుడు శ్రీకర్ చేతులమీదుగా అందజేశారు.

### భారీ అన్నసమారాధన



అన్నసమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

హిరమండలం: స్థానిక అంధవరపు వీధిలో వినాయక నవరాత్రి వేడుకలు ముగిశాయి. దీనిలో భాగంగా శుక్రవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా ఇక్కడ వేడుకలు ఘనంగా చేపట్టారు. కార్యక్రమంలో పూజా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### మర్యాదపూర్వక భేటీ



కృష్ణదాస్‌ను సత్కరిస్తున్న నాగార్జున యాదవ్

నరసన్నపేట: జిల్లాకు వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వాలంటీర్ విభాగం అధ్యక్షుడు నాగార్జున యాదవ్ మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌ను మబగాంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో విశాఖ జిల్లా వలంటీర్ విభాగం అధ్యక్షుడు పేల ప్రేమ కిరణ్, వైఎస్సార్‌సీపీ జోనల్ వలంటీర్ విభాగం ఇన్‌చార్జి సునీల్, జిల్లా అధ్యక్షుడు గండేటి రమణ, నియోజకవర్గ అధ్యక్షుడు కరణం గణపతి తదితరులు పాల్గొన్నారు.



గుంతలమయంగా ఉన్న బసివలస రోడ్డు



బురదమయంగా ఉన్న దూకులపాడు రోడ్డు

# దారులు అధ్వానం.. ప్రయాణం నరకప్రాయం..!

- దారుణంగా గ్రామాలకు వెళ్లే రోడ్లు
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని ప్రభుత్వం

నరసన్నపేట: రోడ్ల నిర్మాణాలకు సంబంధించి పల్లె పండగ పేరుతో కూటమి నాయకులు ఎంతో హడావుడి చేశారు. తీరా చూస్తే ప్రకటనలపై చూపిన శ్రద్ధ, పనులు పూర్తి చేయడంలో మరిచారు. దీంతో పనులు పూర్తవ్వక అసంపూర్తి రోడ్లపై ప్రయాణాలు చేయడం పక్కనబెడితే, కనీసం నడవడానికి కూడా ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. నరసన్నపేట మండలంలోని పలు రోడ్ల పరిస్థితే దీనికి ఉదాహరణ. మండలంలోని గొట్టిపల్లి బసివలస రోడ్డులో అడుగుకో గుంత ఉంది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు హడలిపోతున్నారు. 40కి పైగా గ్రామాల ప్రజలకు ఈ రహదారే ఆధారం. అయితే ఈ రోడ్డు మరమ్మతులపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఇటీవల కురిసిన వర్షాలకు మరింత దారుణంగా మారింది. దీంతో కనీసం గోతులు అయినా పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు. అలాగే దూకులపాడుకు వెళ్లే రహదారి బురదమయంగా ఉంది. గత ప్రభుత్వంలో ఈ రోడ్డుపై అనేక ఆరోపణలు చేసిన కూటమి నాయకులు, తమ 15 నెలల పాలనలో పైసా కూడా వెచ్చించకపోవడంతో



కంబకాయ కూడలి నుంచి వెళ్లే మార్గంలో...



నారాయణవలస కూడలి వద్ద చేసిన మరమ్మతులు ఊడి గోతులతో నిండిన రోడ్డు

రోడ్డుపై నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేకుండా పోయింది. వర్షం పడితే రోడ్డుపై నీరు చేరి వాహనదారులు చుక్కలు చూస్తున్నారు.

**ఇసుక లారీలతో ధ్వంసం**

మడపాం నుంచి బుచ్చిపేటకు వెళ్లే రోడ్డు ఇసుక ట్రాక్టర్లు, లారీలతో ధ్వంసమైంది. బుచ్చిపేట ఊర్లో రోడ్డు అధ్వానంగా మారింది. సుమారు అర కిలోమీటరు పొడవున రోడ్డంతా గుంతలతో ఉండడం



బుచ్చిపేటలో గోతులతో ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు

తో గ్రామస్తులు నరకం చూస్తున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే చేనులవలస, ముషిడిగట్టుల వద్ద కూడా రోడ్డు సరిగా లేదు. ఇకపోతే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కంబకాయ రోడ్డును రూ.లక్షలు వెచ్చించి మరమ్మతులు చేశారు. కానీ పనుల్లో నాణ్యతా లోపం కారణంగా కొన్ని నెలల్లోనే మళ్లీ అధ్వానంగా మారింది. నరసన్నపేట టౌన్‌లో కంబకాయ కూడలి నుంచి ఎన్‌హెచ్ అండర్ బ్రిడ్జి మధ్య రోడ్డు వర్షాలకు పూర్తిగా శిథిలమైంది. దీనిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రోడ్డులో ఆక్రమణలు తొలగించినా రోడ్డు పనులు చేయకపోవడం వలన ప్రయోజనం లేదని స్థానికులు అంటున్నారు. ఈ రోడ్డుపై వాహనాలు నడపాలంటే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా మురుగు నీరు రోడ్డుపైకి వస్తోంది. దీనిని మళ్లించాలని స్థానికులు కోరుతున్నారు.

### హరనాథరావుకు నివాళి



నివాళులర్పిస్తున్న కృష్ణదాస్ తదితరులు

నరసన్నపేట: పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారి పొట్నూరు హరనాథరావు మృతదేహానికి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం నివాళులర్పించారు. అనంతరం అతని కుమారులు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంచి స్నేహితుడిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ఎంపీపీ ఆరంగి మురళి, నాయకులు ధర్మాన రామదాస్, కేసీహెచ్‌బీ గుప్త, బూరల్లి శంకర్, ముద్దాడ బైరాగి నాయుడు, దండి జయప్రకాశ్, ధర్మాన జగన్, తంగుడు జోగారావు తదితరులు ఉన్నారు.

## కూరగాయల సాగుతో అదనపు ఆదాయం



కూరగాయల పంటలను పరిశీలిస్తున్న సిబ్బంది

సారవకోట: వరిపంట పొలం గట్లుపై కూరగాయల సాగుతో అదనపు ఆదాయం వస్తుందని ప్రకృతి వ్యవసాయ డివిజన్ మాస్టర్ ట్రైనీ టి.రమణ సూచించారు. శుక్రవారం మండలంలోని బద్రి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరిసాగు చేస్తున్న రైతులకు లింగాకర్షక బుట్టలు పెట్టించడంపై అవగాహన కల్పించారు. అనంతరం పొలంగట్లుపై సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు ఏవిధంగా చేపట్టవచ్చునో వివరించారు. గట్లుపై కూరగాయలు సాగు చేయడం వలన ప్రధాన పంటకు పురుగు, తెగుళ్ల ఆశించవని తెలిపారు. ఆయనతో పాటు సిబ్బంది జగదీశ్వరరావు, లజపతిరావు, మీనాక్షి, శారద తదితరులున్నారు.

## ఎట్టకేలకు..!

**సాక్షి ఎఫెక్ట్...**



మురుగునీరు వెళ్లేందుకు తవ్విన కాలువ

సారవకోట: మండలంలోని వడ్డినవలస గ్రామానికి సమీపంలో రోడ్డుపై నిలిచిపోతున్న మురుగు నీరు బయటకు వెళ్లేమార్గం చూపించారు. ఈ గ్రామంలో మురుగు నీటి కాలువలు జాతీయ రహదారి నిర్మాణం చేపట్టే సమయంలో అనుసంధానం చేయకపోవడంతో వర్షం పడితే గ్రామంలోని వీధుల నుంచి వచ్చే మురుగు నీటితో పాటు వర్షపు నీరు జాతీయ రహదారిపై నిలిచిపోతోంది. దీనిపై సాక్షి పత్రికలో ఇటీవల ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీనిలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ కాలువ తవ్వించి మురుగునీరు బయటకు వెళ్లేందుకు మార్గం చూపించారు.

## పాఠశాలకు ఫర్నీచర్ వితరణ



తవుడు మాస్టారును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పొందూరు: మండలంలో బురిడికంచరాం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మెండ తవుడు రూ.20 వేలు విలువ చేసే ఫర్నీచర్‌ను వితరణగా శుక్రవారం అందజేశారు. అనంతరం తవుడు మాస్టారుకు పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మురళీబాబు, పీఏసీఎస్ చైర్మన్ వండాన మురళీ, పీఎంసీ చైర్మన్ అసిరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి



మెళియాపుట్టి: మాట్లాడుతున్న ఆశాల అధ్యక్షురాలు ధనలక్ష్మి



బూర్జ: మహాసభలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బూర్జ: అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.కల్యాణి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బూర్జ ప్రాజెక్టు మహాసభ శుక్రవారం బూర్జ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 14వ తేదీన పాతపట్నంలో జరిగే జిల్లా అంగన్‌వాడీ యూనియన్ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**ఆశ కార్యకర్తల వేతనలు పెంచాలి**

మెళియాపుట్టి: పోరాడితేనే ప్రభుత్వాలు దిగివస్తాయని ఆశ కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం చాపర సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ఆశాల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇటీవల పోరాటాలు చేయడంతోనే పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యూటీ, ప్రసూతి సెలవులకు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అదేవిధంగా వేతనాలు రూ.26,000 లకు పెంచాలని కోరారు. అనంతరం పలువురు సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. ఈనెల 14వ తేదీన శ్రీకాకుళంలో జరగబోయే మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశాల జిల్లా సంఘం కార్యదర్శి ఉత్తర, మండల సంఘం అధ్యక్షురాలు స్వర్ణలత పట్నాయక్, సీఐటీయూ నాయకుడు పోలాకి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రవచన కర్తకు సత్కారం

కొత్తూరు: మండల కేంద్రంలోని దేవర వీధిలో శుక్రవారం ప్రముఖ ప్రవచన కర్త యాలాల శ్రీనివాసరావును స్థానిక సీఐ చింతాడ ప్రసాద్ సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రవచనాలు ద్వారా యువతకు మంచి మాటలు చెప్పడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమంలో టీటీడీ ఆధ్యాత్మిక మండలి మండల కన్వీనర్ పొగిరి రవి తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాసరావును సత్కరిస్తున్న దృశ్యం

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

గురుపూజోత్సవం పురస్కరించుకుని జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను శుక్రవారం ప్రదానం చేశారు. పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువులకు పురస్కారాలు అందజేశారు. వారి సేవలను కొనియాడారు. – శ్రీకాకుళం కల్చరల్



పి.రమేష్, పారాపురం ఎంపీపీఎస్ | టి.రాధిక, జీహెచ్ఎస్ హిరమండలం | ఎ.శివరామకృష్ణ, కొర్లకోట జెడ్పీహెచ్ఎస్ | ఎం.కృష్ణారావు, రామకృష్ణాపురం జెడ్పీహెచ్ఎస్ | బి.రాజులు, కోదూరు జెడ్పీహెచ్ఎస్ | అగతమూడి రమేష్, కిట్టాలపాడు జెడ్పీహెచ్ఎస్



కె.అరుణకుమారి, నందవ స్కూల్ | డి.శ్రీనివాసరావు, మెళియాపుట్టి జెడ్పీహెచ్ఎస్ | బి.ముఖలింగం, పురుషోత్తపురం జెడ్పీహెచ్ఎస్ | పి.శ్రీనివాసరావు, అంబావల్లి ఎంపీయూపీఎస్ | సుంకు దాలయ్య, గులుమూరు స్కూల్ | సీహెచ్ దుర్గారావు, తామర ఎంపీ మోడల్ స్కూల్ | రెడ్డి ఇందిర, హిరమండలం జెడ్పీహెచ్ఎస్



ఎస్.సుజాత, గులుమూరు జెడ్పీహెచ్ఎస్ | ఎం.రోజా, కొత్తూరు జీహెచ్ఎస్ | బి.అప్పయ్య, అక్కులపేట జెడ్పీహెచ్ఎస్ | కె.రాజ నారాయణ, అవలింగి ఎంపీపీఎస్ | పి.ప్రభాకరరావు, పెద్ద లోలుగు ఎంపీపీఎస్ | కేవీఎం సత్యనారాయణ, పిల్లలవలస ఎంపీపీఎస్ | ఎ.రాజేష్, దిమిలి ఎంపీపీఎస్



డి.రమేష్, పెద్ద కోరాడ ఎంపీపీఎస్ | నూలు దేవిక, కోరాడ ఎంపీపీఎస్ | జల్లు కాశీవిశ్వేశ్వరరావు, లక్కుపురం ఎంపీపీఎస్ | జి.ప్రవీణ్‌కుమార్, తిమడాం ఎంపీపీఎస్ | నక్క అప్పయ్య, బసివలస ఎంపీపీఎస్ | మూల శ్యామలరావు, సుసరాం జెడ్పీహెచ్ఎస్ | చింటు వాసుదేవరావు, కరవంజ ఎంపీపీఎస్

### ఖరీఫ్ ప్రణాళికలో ప్రభుత్వం విఫలం

హిరమండలం: ఖరీఫ్ ప్రణాళికలో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందని వైఎస్సార్‌సీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. రైతులకు ఎరువులు అందించలేని స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉండడం సిగ్గు చేటన్నారు. చంద్రబాబు హయాంలో రైతులు దారుణంగా నిర్లక్ష్యానికి గురయ్యారని, రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సరిపడా ఎరువులు అందించడంలో ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోందన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, రైతుసేవా కేంద్రాల వద్ద రైతులు బారులుదీరి ఉండడం బాధాకరమన్నారు.

### మండల సర్వసభ్య సమావేశం నేడు

జలుమూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరవ్వాలని కోరారు.

### ఆలయం మూసివేత రేపు

పాతపట్నం: భాద్రపద శుద్ధ పౌర్ణమి ఆదివారం రాత్రి ఏర్పడనున్న సంపూర్ణ చంద్ర గ్రహణం పురస్కరించుకొని నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి మూసివేస్తున్నట్లుగా ఆలయ ఈవో వి.వాసుదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణానంతరం ఆలయంలో సంప్రోక్షణం, శుద్ధి కార్యక్రమాల అనంతరం, 8వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని తెలియజేశారు.

### బాధ్యతల స్వీకరణ



సీఐ సన్యాసినాయుడు

పాతపట్నం: పాతపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.సన్యాసినాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన విశాఖపట్నం జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన వానపల్లి రామారావు శ్రీకాకుళం మహిళా పోలీస్‌స్టేషన్ సీఐగా బదిలీపై వెళ్లారు. సీఐ సన్యాసినాయుడుకు పాతపట్నం, మెళియాపుట్టి ఎస్ఐలు లావణ్య, రమేష్‌బాబు, స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

### వైభవంగా పూర్ణాహుతి



పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

నరసన్నపేట: వినాయక నవరాత్రులు శుక్రవారంతో ముగిశాయి. దీనిలో భాగంగా కొత్తవీధితో పాటు పలుచోట్ల పూర్ణాహుతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శనివారం విగ్రహాలు నిమజ్జనానికి ఏర్పాటు చేశారు. సంతపేట, శివనగర్ కాలనీతో పాటు చాలాచోట్ల శుక్రవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## • గురువుది ఉత్తమ స్థానం

సమాజంలో గురువుది ఉత్తమ స్థానమని వక్తలు అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన విద్యా రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులన్నారు. ఈ సందర్భంగా విద్యా బోధనలో విశేష సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలు అందజేసి గౌరవించారు. – సాక్షి నెట్‌వర్క్



హిరమండలం: సర్వేపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఈవో రాంబాబు తదితరులు



నరసన్నపేట: సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి, ఎంపీపీ తదితరులు



మెళియాపుట్టి: ఎమ్మార్సీ ఆవరణలో...



బూర్జ: మదనాపురం గ్రామంలో...



బూర్జ జెడ్పీహెచ్ స్కూల్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



కొత్తూరు: ఓం శాంతి ధ్యాన మందిరంలో ఉపాధ్యాయులకు సత్కారం